విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 25, మార్చి 2024

మండలంలో జోరు అందుకున్న కండువాల మార్పులు

వలసలు పార్టీలకు కలిసిచ్చేనా

చేరికలను ప్రోత్సహిస్తున్న ఇరు పార్టీల నాయకులు

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: సార్వత్రిక ఎన్నికల నగారా మోగడంతో ఆయా పార్టీ అభ్యర్థులు ప్రచారంలో నిమగ్నమవతున్నారు. బనగానపల్లె నియోజవర్గం నుండి వైసీపీ అభ్యర్థిగా మరోమారు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బరిలో నిలిచేందుకు సిద్ధమవుతున్నారు. తెలుగుదేశంపార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పోటీ పడుతున్నారు. నియోజకవర్గంలోని కొలిమిగుండ్ల మండలం గెలుపోటంలో కీలకంగా మారడంతో ఇరువురు అభ్యర్థులు మండలంపైనే దృష్టి సారించడంతో వలసల రాజకీయం రసవత్తరంగ మారింది. జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి సొంత మండలం కావడంతో అందరి దృష్టి పడింది. గతంలో ఎన్నడులేని విధంగా చేరికలను ప్రోత్సహిస్తుండడంతో గ్రామాల్లో రాజకీయాలు శరవేగంగా మారుతు న్నాయి. వలసలు చేరికలతో టీడీపీ ముందుండగా ఇటీవల వైసీపీ కూడా వేగం పెంచింది. ఇటీవల ఆయా గ్రామాలకు చెందిన పలువురు మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి సమక్షంలో సైకిల్ ఎక్కగా, అక్కడక్కడ మాత్రం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. కొన్నిచోట్ల మాత్రం వైసీపీ అభిమానులు టీడీపీలో చేరిన 24 గంటల్లోపే మళ్లీ సొంతగూటికి చేరుకున్నారు.ఆయా పార్టీలో చేరుతున్న వారు ఓటర్లను ప్రభావితం చేసే గ్రామ నేతలు, నాయకులు మాత్రం కాదు. వలసలతో జోరు మీదున్న టీడీపీకి ఓట్ల రూపంలో ఎంత మేరకు కలిసి వస్తుందో వేచి చూడాల్సిందే. ఆయా గ్రామాలలో అధికార పార్టీకి చెందిన నాయకుల మీద అసంతృప్తితోనే పలువురు టీడీపీ వైపు అడుగులు వేస్తున్నట్లు భావిస్తున్నారు. ఓటర్లను ప్రభావితం చేసే ఆయా పార్టీలకు చెందిన గ్రామ నాయకులు ఎవరు నేటి వరకు మాత్రం పార్టీని వీడలేదు.ఒకప్పుడు టిడిపికి కంచుకోటగా ఉన్న మండలం వైసీపీ ఆవిర్భావం నుండి మాత్రం వైసీపీకి అండగా ఉంటున్నది.ప్రతి ఎన్నికల్లో మండల ప్రజలు వైసీపీకే జై కొట్టారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి ఈ మండలం నుండి 6 వేలకు పైగా మెజార్టీ లభించింది. మండలంలో దాదాపు 40500 వేల మంది ఓటర్లు ఉన్నారు. దీంతో టీడీపీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి మండలంపై ప్రత్యేక దృష్టి సారించి వలసలు చేరికలను ప్రోత్సహిస్తూ పట్టును పెంచుకునేలా వ్యూహ రచనలు చేస్తున్నారు. టీడీపీ సీనియర్ నాయకులు ఐవి పక్కిర రెడ్డిని మండల కేంద్రంలో అందుబాటులో పెట్టి టీడీపీ కార్యకర్తలు, నాయకులకు బీసీ భరోసా కల్పిస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా వలసలు ఏపార్టీకి ఎంతవరకు కలసి వస్తాయన్నది వేచి చూడాల్సిందే మరీ.!

నిరుద్యోగ సమస్యల పరిష్కారంలో విఫలమైన ప్రభుత్వాలకు బుద్ధి చెప్తాం

విశాలాంధ్ర -డోన్: నిరుద్యోగ సమస్యల పరిష్కారంలో విఫలమైన ప్రభుత్వాలకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని ఏఐవైఎఫ్ నాయకులు అన్నారు. అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) డోన్ మండల పట్టణ సమితి సమావేశం ఆదివారం డోన్ పట్టణంలోని నక్కి రామన్న భవనం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రణత్ యాదవ్ ,డిహెచ్‌పియస్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్,బోయ బొంతిరాళ్ల సర్పంచు రవి మోహన్,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సూర్య ప్రతాప్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి వరదరాజులు, పట్టణ కార్యదర్శి నారాయణ వారు మాట్లాడుతూ 2014 ఎన్నికల ముందు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి 10సంవత్సరాలు అవుతున్న కనీసం రెండు కోట్ల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని వారన్నారు. అదేవిధంగా దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలు బిఎస్ఎన్ఎల్, రైల్వే విమానాశ్రయాలు, ఓడరేవులు, ఉక్కు పరిశ్రమలు మొత్తం కార్పొరేట్ సంస్థలకు గంపగుత్తగా కట్టబెడతా ఉన్నారనిని మండిపడ్డారు.దేశంలో ఉన్న సంపద మొత్తం దోచి కార్పొరేట్ సంస్థల జెబులు నింపుతా ఉన్నారన్నారు.విభజనకు ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తమ అధికారంలోకి వస్తే ప్రత్యేక హెూదా, వెనుకబడిన ఉత్తరాంధ్రకు నిధులు,రాయల సీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని చెప్పారని కానీ ఇంతవరకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన పాపను పోలేదన్నారు.అదేవిధంగా దేశంలో ఇంత దోపిడీ అవినీతి జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతున్న రాష్ట్రంలో ఉన్న వైసిపి, ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలు టిడిపి, జనసేన ఏమాత్రం ప్రశ్నించడం లేదన్నారు.దేశంలో మహిళల మానప్రాణాలు తీస్తున్న,ముస్లింలపై,దళితులపై దాడులు జరుగుతున్న అధికార పార్టీ వైసిపి, ప్రతిపక్ష పార్టీలు జనసేన, టిడిపిలో కేంద్ర ప్రభుత్వ కాలర్ పట్టుకోవడం పోయి కాళ్లు పట్టుకుంటున్నారని వారన్నారు. అదేవిధంగా 2019 ఎన్నికలకు ముందు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని,ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారన్నారు. మెగా డీఎస్సీ విడుదల చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 5 సంవత్సరాలు అవుతున్న ఇచ్చిన హామీలు నెరవేర్చిన పాపాన పోలేదని, ఏవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి యువజన సంఘాలు ఆందోళన చేస్తే ఎన్నికల ముందు ఓట్ల కోసం అరకొర 6100 వంద డీఎస్సీ పోస్టు విడుద ఏసి నిరుద్యోగులను దగా చేశారన్నారు.ఇరు పార్టీలకు తగిన గుణపాఠం ఎన్నికల్లో చెప్పాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు విజయ్, చంద్ర,ధర్మేష్, మనోజ్, దివాకర్, రాఘవేంద్ర,ఇర్ఫానా,మద్దిలేటి అశోక్,మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

మండల అధ్యక్ష కార్యదర్శులుగా..:
డోన్ మండల అధ్యక్షునిగా విజయ్, మండల కార్యదర్శిగా రంగస్వామి, మండల సహాయ కార్యదర్శులుగా చంద్ర, ఇర్ఫాన, మండల ఉపాధ్యక్షులుగా మనోజు, శ్రీకాంతు నాగరాజు రాఘవేంద్ర రవిలను ఎన్నుకున్నారు.పట్టణ అధ్యక్ష కార్యదర్శులుగా డోన్ పట్టణ అధ్యక్షునిగా రజాక్, పట్టణ కార్యదర్శిగా దివాకర్‌లతో పాటుగా కార్యవర్గ సభ్యులు 20 మంది తో నూతన కమిటీ ఎన్నుకున్నారు.

టీడీపీలోకి కొనసాగుతున్న చేరికలు

విశాలాంధ్ర-బనగానపల్లె: బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన చేరికల కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్థన్ రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్న వైసీపీ నాయకులు బనగానపల్లె కరెంటు ఆఫీస్ ఏరియాకి చెందిన ఒకటో వార్డు మెంబర్ సంగు శ్రీనివాస్‌రెడ్డి, హుస్సేన్‌వలి, మాధవ్‌రెడ్డి, అక్బర్‌వలి, మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పాషావలి, మదార్‌వలి, శివారెడ్డి చనుగొండ్ల, వెంకటరాముడు వడ్డే, పుల్లయ్య, పీరాహుస్సేన్, మురళి, ఫణిందర్ రెడ్డి, మద్దిలేటి రెడ్డి, నబీరసూల్, చాంద్, హాజీ, కరీం తదితర 25 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈసందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో రాష్ట్రంలో మన ప్రజాప్రభుత్వం ఏర్పడబోతుంది, అందరం కలిసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుందాము అని పిలుపునిచ్చారు. టీడీపీలో చేరిన ప్రతీ ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందన్నారు.

బస్సుయాత్రకు 'సిద్ధం' కండి

విశాలాంధ్ర-నందికొట్కూరు: ఈనెల 28వ తేదీన నంద్యాలలో జరుగనున్న జగనన్న సిద్ధంబస్సుయాత్రను విజయవతం చేయాలని రాష్ట్ర యువ జన విభాగం అధ్యక్షులు శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 28న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా మేమంతా సిద్ధం పేరుతో బస్సుయాత్ర నంద్యాలకు రావడం జరుగుతుందన్నారు. కాబట్టి నందికొట్కూరు నియోజకవర్గం నుండి 10 వేల మందితో వైసీపీ కార్యకర్తలు తరలివచ్చి బస్సుయాత్రను విజయవతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 2024 ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులు రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు.ఈ ఐదేళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమం, అభివృద్ధి నియోజకవర్గంలో మనం చేసిన మంచి గురించి ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించి తెలియజేయలన్నారు.

బెట్టింగ్‌లతో జీవితాలు నాశనం చేసుకోవద్దు

విశాలాంధ్ర -వెలుగోడు : ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభమయ్యాయని, వీటి పై ఎవరైనా క్రికెట్ బెట్టింగ్‌లకు అలవాటు పడి వారి జీవితం నాశనం చేసుకోవద్దని ఎస్సై భూపాలుడు హెచ్చరించారు. ఎస్సై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వెలుగోడులో ఎవరైనా క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే వారి మీద కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.సదరు సమాచారం మీకు తెలిసిన యెడల పోలీస్ వారికి సమాచారం తెలపవలసిందిగా కోరుతున్నామన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్రాభివృద్ధి చెందాలంటే అది ఒక చంద్రబాబుతోనే సాధ్యమని జిల్లా తెలుగు దేశంపార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు. ఆదివారం 17వవార్డు విశ్వనగర్ పర్యటన చేపట్టారు. ఫిరోజ్ మాట్లాడుతూ పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో యువతకు ఉపాధి కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. టీడీపీకి ఓటేసి వైసీపీకి బుద్ధి చెప్తారన్నారు. నాయకులు మద్దయ్య, లాయర్ ఖాజాహుస్సేన్, చాందు, శీను, కృష్ణ, షరీఫ్, గఫూర్, అంజి , కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

శిల్పా అనుచరులు టిడిపిలో చేరిక : స్థానిక 8వ వార్డు సంచి పట్టల వీధికి చెందిన శిల్పా అనుచరులు షబ్బీర్, అలీ వారి ముఖ్య అనుచరులు 70 మంది టీడీపీ వార్డు ఇంచార్జ్ ఉప్పరి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్ఎండి ఫిరోజ్ సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి ఫిరోజ్ టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

రాతిదూళం పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-చాగలమర్రి : మండల పరిధిలోని పెద్దవంగలిలో అత్యంత ప్రసిద్ధి గాంచిన శ్రీ హజరత్ దస్తగిరి స్వామి ఉరుసు సందర్భంగా రాతిదూళం పోటీలు ప్రారంభమయ్యాయి.ఈ పోటీలను ఏఎస్సై అబ్దుల్ నబి ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కడప,నంద్యాల జిల్లాలకు చెందిన 17 జతల వృషభరాజములు పాల్గొన్నాయన్నారు.ఈ పోటీల్లో విజేతలైన వృషబాలకుబహుమతులు వరుసగా రూ.25 వేలు, రూ.15వేలు, 14 తులాల వెండి, రూ.10,016,రూ.6,116, రూ.5,116లు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు దర్గా కమిటీ సభ్యులు ముల్లా షేక్ రబ్బానీ, ముల్లా చిన్న గౌస్ పీర, ముల్లా మహబూబ్ పీరా, ముల్లా లాలూ బాషా, ముల్లా ఇమామ్ బాషా, ముల్లా మహబూబ్ బాషా, ముల్లా మైనదీన్, ముల్లా సాహెబ్ పీరా,దాతలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా హెూలీ వేడుకలు

విశాలాంధ్ర -చాగలమర్రి : మండలంలో హెూలీ పండగ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ముత్యాలపాడు తండాలో ఉదయం నుంచే తమ తమకాలనీల్లో చిన్నాపెద్ద భేదం లేకుండా చిన్నారులు, పెద్దలు, మహిళలు, రంగులు ఒకరిపై ఒకరు చల్లు కుని సంబరాలు జరుపుకున్నారు. చిన్నారులు ఉదయం నుండే చిన్న చిన్న కర్రలతో జాజిరి పాటలు పాడుతూ జాజిరిఆట ఆడారు. కాలనీలు, రోడ్లు రంగులమయం అయ్యాయి. నాయకులు ఒకరికి ఒకరు రంగులు చల్లి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కలసికట్టుగా క్షయ వ్యాధి నిర్మూలిద్దాం..!

విశాలాంధ్ర- ఆత్మకూరు టౌన్: అందరం కలిసికట్టుగాక్షయవ్యాధిని నిర్మూలిద్దాం అంటూ సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాయుడు, టిబి యూనిట్ వైద్య అధికారి పవన్ కుమార్ పిలుపునిచ్చారు. ముందుగా ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా క్షయవ్యాధి క్రిమిని కనుగొన్న శాస్త్రవేత్త డా. రాబర్ట్‌కాక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వైద్యాధికారులు రాయుడు, పవన్ కుమార్ మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడాలని, ప్రతి నెల ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం నందు మీ ఊరిలో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం పౌష్టికాహార కిట్లను క్షయ వ్యాధిగ్రస్తులకు అందించారు. టిబి సూపర్వైజర్లు చెరుకు రవికుమార్, మస్తానయ్య మాట్లాడుతూ ఆధునిక పరికరాలతో ఆత్మకూరు, పాములపాడు, బైర్లూటి, ఎర్రమఠం, సున్నిపెంట ఆరోగ్య కేంద్రాలలో గళ్ళ నమూనా పరీక్షలు చేస్తున్నారని, క్షయ వ్యాధి అనుమానితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ జబీబుల్లా, స్టాఫ్ నర్సు రాఘవ, రెహనా, సిబ్బంది మద్దిలేటి, దిలీప్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని పరామర్శించిన బీసీ ఇందిరమ్మ

విశాలాంధ్ర- బనగానపల్లె: నియోజకవర్గ కేంద్రమైన బనగానపల్లెలోని ఈద్గానగర్ కు చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు రామ గురువాచారిని బీసీ ఇందిరమ్మ జనసేన పార్టీ నాయకులు చిన్నబాబు, భాస్కర్‌లతో కలిసి పరామర్శించారు. శుక్రవారం నంద్యాల నుండి బనగానపల్లెకు వస్తూ మిట్నాల వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి రామాచారి గాయపడ్డారు. విషయం తెలుసుకున్న బీసీ ఇందిరమ్మ గాయపడ్డ రామాచారిని కలిసి జనసేన పార్టీ సభ్యులు కూడా తమ వారేనని వారికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని తెలియజేశారు. అంతేకాకుండా తక్షణ ఆర్థిక సాయంగా రూ.20వేలు అందచేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాయల సీమ సలాం,జనసేన పార్టీ నాయకులు ఖాసిం, షేక్షావలి, ప్రసాద్, హాజీవలి తదితరులు పాల్గొన్నారు.

సొంత కుటుంబాలను నమ్మించి మోసం చేసిన వ్యక్తి ఆర్థిక మంత్రి- కోట్ల

విశాలాంధ్ర-బేతంచెర్ల: సొంత కుటుంబాలనే నమ్మించి మోసం చేసిన ఆర్థిక ఉగ్రవాది ఆర్థిక మంత్రి బుగ్గన అని మాజీ కేంద్రమంత్రి,డోన్ టీడీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన బేతంచర్లలోని బుగ్గన ప్రసన్నలక్ష్మి నివాస ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ ఆర్థిక మంత్రి సొంత తమ్ముడైన బుగ్గన ప్రభాకర్ రెడ్డికి నగర పంచాయతీ చైర్మన్ పదవి ఇస్తానని ఆశ చూపి పార్టీలో చేర్చుకున్న అనంతరం ఆయన పదవి గద్దెనక్కగానే బుగ్గన ప్రభాకర్ రెడ్డిని గెంటేయడం దారుణమని, సొంత కుటుంబాలకు న్యాయం చేయని వ్యక్తి రాష్ట్రానికి ఏం చేస్తారని ఎద్దేవా చేశారు. అలాగే నియోజకవర్గంలో నాయకులను బెదిరింపులకు గురి చేస్తున్నారని, కార్యకర్తలు ఎవరూ అధైర్య పడొద్దని, అందరికి అండగా ఉంటామని భరోసా నిచ్చారు. అనంతరం బుగ్గన ప్రభాకర్ రెడ్డితో పాటు 400 మంది కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మాజీ మంత్రి కే.యి.ప్రభాకర్ రెడ్డి,కోట్ల గిరిధర్ రెడ్డి,కోట్ల చిత్ర,మండల కన్వీనర్ ఎల్లా నాగయ్య, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, జకీరుల్లా బేగ్,తిరుమలేష్ చౌదరి, టీడీపీ రాష్ట్ర క్రిస్టియన్, ఎస్టీసెల్ కార్యదర్శులు మేకల నాగరాజ్, రవీంద్ర నాయక్, సర్పంచులు శ్రీనివాస్ యాదవ్, నాగరాజ్, బుగ్గన మాధవి కౌన్సిలర్ అంజి,న్యాయవాది భాస్కర్ రెడ్డి,రంగా రెడ్డి,మాజీ జడ్పిటిసి మోహన్ రెడ్డి,జనసేన నాయకులు మద్దిలేటి స్వామి, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

26న జర్నలిస్టులకు అవగాహన సదస్సు- జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర -నంద్యాల రూరల్ : జర్నలిస్టులకు ఒక రోజు అవగాహన సదస్సు ఈనెల 26న (మంగళ వారం) స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకటనలో తెలిపిన వివరాల మేరకు ఉదయం 11.30 గంటలకు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో త్వరలో జరగనున్న "2024 సాధారణ ఎన్నికలలో భాగంగా ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు **'అవగాహన సదస్సు'** నిర్వహించడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా 'రాజకీయ ప్రచార ప్రకటనలు, పెయిడ్ న్యూస్, కేబుల్ ఛానెళ్లలో రాజకీయ ప్రకటనలు, స్క్రోల్స్, మీడియా నిబంధనలు" తదితర అంశాలపై మీడియా వారికి అవగాహన సదస్సు / వర్క్‌షాప్‌ను నిర్వహించనున్నారు.ఈ అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టరు తో పాటుగా ఇతర ఉన్నతాధికారులు హాజరై ఎన్నికలకు సంబంధించి సూచనలు, సలహాలు, పోలింగ్ కేంద్రాలలో జర్నలిస్ట్‌లు అనుసరించబోయే విధానాలను పలు అంశాలు అందించనున్నారు.అవగాహన సదస్సుకుప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులందరూ వివిధ పత్రికలకు చెందిన డెస్క్ ఇంచార్జిలు, యాడ్స్ ఇంచార్జిలు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు అందరూ తప్పక హాజరై ఈ వర్క్‌షాప్‌ను విజయవంతం చేయాలని కోరారు.

అక్రమ పాలనకు అంతం పలుకుదాం-కేఈ శ్యాంబాబు

విశాలాంధ్ర-వెల్దుర్తి: రాష్ట్రంలో అక్రమ పాలనకు అంతం పలికేందుకు ప్రతి ఒక్కరూ చైతన్య వంతులు కావాలని, రాబోయే ఎన్నికలలో అధికార వైసీపీని ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉండాలని పత్తికొండ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఈ.శ్యాంబాబు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని రత్నపల్లి, యాదరాళ్ళ, సర్పరాజపురం, రామళ్ళకోట గ్రామాల్లో కేఈ.శ్యాంబాబు మండల నాయకులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకువివ రించి త నను గె లిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో నాయకులు ఎల్ఈ.జ్ఞానేశ్వర్‌గౌడ్, బొమ్మిరెడ్డిపల్లె సుబ్బరాయుడు,మండల టీడీపీ అధ్యక్షుడు టి.బలరాంగౌడ్, లక్ష్మిరెడ్డి, రత్నపల్లె రామళ్లకోట ఆనంద్,కృష్ణఆచారి, శశి, మాజీ మండల అధ్యక్షుడు జయ రాముడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు

విశాలాంధ్ర-నందికొట్కూరు : నియోజకవర్గ పరిధిలోని తంగడంచ, తాటిపాడు గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు జూపల్లి గోకారమయ్య, మధు గోవర్ధన్, వంగాల వీరారెడ్డి, మహబూబ్ హుస్సేన్, ప్రభాకర్ రెడ్డి వీరితోపాటు 50 కుటుంబాలు టీడీపీ నంద్యాల పార్లమెంటు ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయ సూర్య ఆధ్వర్యంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు.తంగడంచ గ్రామం నుంచి టీడీపీలో చేరిన వారు శ్రీనివాసులు,గోకారి,మధు, బాలీశ్వరయ్య, శ్రీనివాసులు, వినోద్, నాగరాజు, సుబ్రహ్మణ్యం, జంబులయ్య, గోకారం అయ్యా, మునిస్వామి, మల్లికార్జున, శ్రీధర్, దుర్గప్రసాద్, నారాయణ, గోవర్ధన్, గణేష్, శివ కుమార్‌లున్నారు.తాటిపాడుకు చెందిన వంగాల లక్ష్మీదేవి సర్పంచు, కృష్ణారెడ్డి, రంగారెడ్డి మాజీ జెడ్పిటిసి, సలమారెడ్డి, బాబురెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, రమేష్, వలిభాష, చిన్న ఉసనాళం, వెంకట్‌రెడ్డి, లక్ష్మీనారాయణగౌడ్, శ్రీనివాసులు, చాంద్ బాషా, నాగమయ్య, కుమారస్వామి, లక్ష్మణ గౌడ్ తదితరులు ఉన్నారు.

డీజిల్ ట్యాంకర్ - కారు ఢీ ఒకరు మృతి

విశాలాంధ్ర-పాములపాడు: పాములపాడు -రుద్రవరం గ్రామాల మధ్యలో కే.జీ.రోడ్డుపై డీజిల్ ట్యాంకర్-కారు ఎదురెదురుగా ఢీ కొనడంతో ఒకరు మృతి, ఇద్దరికీ గాయాలు అయ్యాయి. కాకినాడ నుండి కర్నూలు వైపు వెళుతున్న డీజిల్ ట్యాంకర్ అదే సమయంలో ఆరుగురు కుటుంబ సభ్యులతో కలిసి కర్నూలు నుండి శ్రీశైలం వైపు వెళుతున్నకారు ట్రాక్టర్‌ను ఓవర్టేక్ చేసే క్రమంలో ఢీకొనడంతో కారు డ్రైవింగ్ చేస్తున్న కర్నూలు పట్టణంలోని బీ-క్యాంప్, సోమప్ప కాలనీకి చెందిన మద్దిరెడ్డి. రవీంద్రనాథ్ రెడ్డి (38) అక్కడికక్కడే మృతి చెందగా, మృతుడి తండ్రి రామ తిమ్మారెడ్డికి కాలు విరగడం, కూతుర్లు లోహిత, చైత్రరెడ్డి ఆరేళ్ల పాపకు మొహంపై, తదితర చోట్ల తీవ్ర గాయాలు కాగా, భార్య సింధుజలకు స్వల్ప గాయాలయ్యాయి. వారందరూ కర్నూలుకు చెందినవారే. పాములపాడు ఎస్సై జి.అశోక్ రవీంద్రనాథ్‌రెడ్డి మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం తరలించారు. గాయపడ్డవారిని మెరుగైన చికిత్స కొరకు కర్నూలు సర్వజన వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

పార్టీ విజయానికి యువత నడుం బిగించాలి- ఎమ్మెల్యే శిల్పా

విశాలాంధ్ర-నంద్యాల: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో యువత తమ యొక్క శక్తి సామర్థ్యాలను పార్టీ విజయానికి వినియోగించాలని, భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని దేవ నగర్, శ్యామ్ నగర్, వీసీ కాలనీ ప్రాంతంలోని యువకులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి సమక్షంలో 27 అవార్డు వైసీపీ ఇంచార్జ్ దేవ నగర్ బాషా, మేస చంద్రశేఖర్, భాస్కర్, కంటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ పాంశావళి అధ్వర్యంలో వైయస్సార్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. యువతను ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువాలను కప్పారు. ఈనెల 28న నంద్యాలలో నిర్వహించిన మేమంతా సిద్ధం బహిరంగ సభను దిగ్విజయం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమాభివృద్ధి పాలన యువతను ఎంతో ఆకర్షించి పార్టీలో చేరేందుకు సిద్ధం కావడం అభినందనీయమన్నారు.యువత తమ యొక్క శక్తి సామర్థ్యాలను భవిష్యత్ తరాలకు మంచి చేసేందుకు వినియోగించాలని కోరారు.రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి, అమలు చేస్తూ యువతకు ఆదర్శంగా నిలిచి దిశా నిర్దేశాన్ని చేస్తున్న జగన్మోహన్ రెడ్డికి అందరం బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన యువత అంతా శిల్పా కుటుంబ సభ్యులని, తన ఇంటి తలుపులు ఎల్లప్పుడూ తెరచి ఉంటాయని తెలిపారు. మీ సమస్యలు పరిష్కరించేందుకు నేను సిద్ధంగా ఉన్నానని భరోసానిచ్చారు. భాస్కర్, రమణయ్య, కంటయ్య, శ్రీను, దుర్గ, రవి, వెంకటేశ్వర్లు, పెద్ద దుర్గా, విజయ్, రమేష్, మాలి భాష, వారి మిత్ర బృందం పార్టీలో చేరారు.

ద్విచక్రవాహనాలు ఢీ.. ఇద్దరు మృతి

విశాలాంధ్ర-నంద్యాల: నంద్యాలశివార్లలోని హైవే జంక్షన్ వద్ద ద్విచక్రవాహనాలు ఢీ కొని ఇద్దరు మృతి చెందారు.బైక్ నడుపుతున్న నంద్యాల వాసి రాజేష్, మరో బైక్ నడుపుతున్న మసీదుపు రంకు చెందిన ప్రసాద్‌రెడ్డి సంఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అతి వేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా తెలిపారు. బైక్‌లపై వెనుక కూర్చున్న మరో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ట్రాఫిక్ సీఐ ఇస్మాయిల్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వివాహ బంధంతోనే జీవితం ముడిపడి ఉంది

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : వివాహ బంధంతోనే జీవితం ముడిపడి ఉందని బలిజ సంఘం నేత, అహెూబిళం శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ నిత్య అన్నదాన సత్రం అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్, బలిజ కులస్తుల వివాహ వేదిక వ్యవస్థాపకుడు జీవిఆర్ రమణ పేర్కొన్నారు. పట్టణంలోని కోదండ రామాలయంలో ఆదివారం బలిజ సంఘీయుల ఉచిత వివాహ పరిచయ వేదిక కార్యక్రమం పుల్లయ్య, రంగస్వామి, ప్రసాద్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మ్యాట్రీమోనీలు, ఆన్లైన్ పెళ్లి సంబంధాల పేరిట వేలకు వేలు డబ్బులు వసూలు చేస్తున్నాయన్నారు. అభిప్రాయలు, మనసులు కలవక ఆదిలోనే విడిపోతున్నారన్నారు. ఇవన్నీ తెలుసుకుని మన సంఘం తరపున జి.వి.ఆర్.ఉచిత వివాహ పరిచయ వేదిక ఏర్పాటు చేసి ఇరువురి అభిప్రాయాలను తెలుసుకుని ఒక్కటి చేసేందుకు పూనుకున్నామన్నారు. పలు జంటలు ఒక్కటై వివాహాలు చేసుకునేం దుకు నిర్ణయం తీసుకున్నాయని వారు తెలిపారు.

ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా- ఎమ్మెల్యే శిల్పా

విశాలాంధ్ర- నంద్యాల రూరల్ : నంద్యాల నియోజకవర్గ ప్రజలకు

ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఏకష్టం వచ్చినా నష్టం వచ్చిన ఎల్లప్పుడూ అండగా ఉంటానని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి అన్నారు.ఆదివారం నంద్యాల మండలం పెద్దకొట్టాల గ్రామంలో నరసింహ అనే వ్యక్తికి సంబంధించిన 15 గొర్రెలు అనుమానాస్పద స్థితిలో మృతిచెందాయి.పెద్దకొట్టాలకు చెందిన వైసీపీ నాయకుడు శివ నాగిరెడ్డి ద్వారా సమాచారం తెలుసుకున్నారు.కాగా ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆదివారం గొర్రెలు మృతి చెందిన సంఘటన పట్ల యజమాని నరసింహను కలసి ప్రమాదం ఏలా జరిగిందని ఆయన ఆరా తీశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొర్రెల యజమాని కుటుంబ సభ్యులతో గ్రామస్తులతో కలసి మాట్లాడారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న కుటుంబానికి తోడుగా నీడగా అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. కుటుంబం ఆర్థికంగా బలపడే వరకు ఏ సమస్యనైనా ఆదుకునేందుకు సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు.

కనుల పండుగగా నారసింహుడి రథోత్సవం

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహెూబిలంలో ఆదివారం రథోత్సవం వైభవంగా జరిగింది. ఉదయాన్నే ఉత్సవ మూర్తులు జ్వాలనరసింహస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ప్రత్యే కంగా అలంకరించి పూజలు నిర్వహించిన అనంతరం రథంలో ఆశీ నులను చేశారు.వేలాదిమంది భక్తులు తిలకిస్తుండగా రథోత్సవం ప్రా రంభమైంది. ఆలయ మాడవీధుల గుండా రథోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు మాట్లాడుతూ కళ్యాణం రోజు స్వామి, అమ్మ వార్లను నేరుగా దర్శించుకోలేని భక్తులకు దర్శనం ఇచ్చేందుకు రథోత్సవం నిర్వహిస్తామన్నారు. కాగా దిగువ అహెూబిలంలో ఉదయం కాలింగ నర్తనోత్సవం కార్యక్రమం జరిగింది. ఉత్సవ మూర్తులైన ప్రహ్లాద వరదస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవారును ప్రత్యే కంగా అలంకరించి అహెూబిల మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. అందులో భాగంగానే అహెూబిలం మఠం చేరుకున్న స్వామికి పీఠాధిపతి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా ఎగువ అహెూబిలంలో క్యూలైన్లు భక్తులతో కిటకిట లాడాయి . జిపిఏ సంపత్, ఓఎస్ డి శివప్రసాద్, కమ్యూనికేషన్ ఆఫీసర్ సీతారామన్ ల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.ఎగువ అహెూబిలంలో రథోత్సవం సందర్భంగా రంగారావు గోష్టి సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం భక్తులకు మజ్జిగ వితరణ చేశారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, సోమవారం 25, మార్చి 2024

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర–ఆదోని రూరల్ : త్వరలో జరిగే ఎలక్షన్ల దృష్ట్యా ఉపాధ్యాయులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం ఎస్టీయూ భవన్లో మండల ఆర్థిక కార్యదర్శి షేక్షావలి అధ్యక్షతన ఎస్టీయూ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల విధుల నుండి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు,గర్భిణీ, బాలింత వంటి ఉపాధ్యాయుని లకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎన్ని కల రిటర్నింగ్ అధికారులను మీడియా ముఖంగా కోరారు. ఈ మధ్యకాలంలో కర్నూలులో జరిగిన హెల్త్ క్యాంపుకు హాజరై స్క్రీనింగ్ చేయించుకున్న ఉపాధ్యాయులకు సైతం ఎన్నికల విధులు ఆర్డర్లు రావడం విస్మయానికి గురి చేసిందని సంబంధిత అధికారులు పరిగణలోకి తీసుకునే ఆరోగ్య సంబంధితవ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు మానవ తా దృక్పథంతో ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు రామాంజనేయులు,ఆదోని మండల అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్ బాబు,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర–ఆదోని: సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ, వైసీపీ, టీడీపీ, జనసేన, పార్టీలకు చెందిన అభ్యర్థులను రాష్ట్రము నుంచి తరిమికొట్టి, ఇండియా కూటమి నుంచి బలపరిచిన కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్రాన్ని దేశాన్ని కాపాడుకుందామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య రాష్ట్ర ప్రజలను కోరారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి ఎస్ సుదర్శన అధ్యక్షతన పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సారి జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు గత ఎన్నికల కంటే భిన్నమైనవని , ప్రధానంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశ సమైక్యత సమగ్ర లౌకికవాదం ప్రధానమైన హక్కులు హరించే పద్ధతులలో పరిపాలన కొనసాగిస్తున్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కులమతాలను రెచ్చగొట్టి గొడవలు సృష్టించి పరిపాలన కొనసాగిస్తున్నారని మెజార్టీగాఉన్న హిందువుల ఓట్లను కొల్లగొట్టి తిరిగి అధికారంలోకి రావాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని బిజెపి ప్రభుత్వానికి ఎదురు తిరిగి మాట్లాడితే అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమైన ప్రభుత్వ రంగ సంస్థలైన టెలికాం ఎల్ఐసి రైల్వే చివరికి అంతరిక్ష పరిశోధన కేంద్రాలను కూడా కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్నారని నరేంద్ర మోడీ అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం చేయలేక ప్రతి ఏడాది యువజనలకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని 100 రోజులలో అధిక ధరలు తగ్గిస్తామని,ఇతర దేశాలలో ఉంటున్న నల్లధనాన్ని రప్పించి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల బ్యాంకు అకౌంట్లో జమ చేస్తానని హామీ ఇచ్చి నేటి వరకు చిల్లి గవ్వ కూడా జమ చేయని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని జరగబోవు ఎన్నికలలో వారికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కలుబావిరాజు సిపిఐ జిల్లా సమితి సభ్యులు టి వీరేష్, సిపిఐ సీనియర్ నాయకులు బస్సాపురం గోపాల్, ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు షేక్షావలి , ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు నరసప్ప, ఎల్లప్ప, వీరేష్, కులవృత్తుల సంఘం జిల్లా కార్యదర్శి కారన్న దళిత సంఘం నాయకులు గురుదాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మంజూరు చేయండి

విశాలాంధ్ర–హెరాళగుంద : హెూలగుందలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మంజూరు చేయాలని సర్పంచు డి.ఎస్.హెసనుల్ల ఆదివారం డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఉన్నదని విద్యార్థులు రెండేళ్లు చదివి ఉత్తీర్ణులై పై చదువుల కోసం ఆదోని, ఆలూరు, కర్నూలు, అనంతపూరం, కర్ణాటక మహారాష్ట్ర రాష్ట్రాలకు తరలి వెళ్తున్నారన్నారు. ఇప్పటికే రెండు ప్రైవేట్ డిగ్రీ కాలేజీలు నడుస్తున్నాయని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మంజూరు చేస్తే విద్యార్థులకు ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. ప్రైవేట్ డిగ్రీకాలేజీలు అధిక ఫీజులు చెల్లించి విద్యార్థులు చదువుకుంటున్నారని ఆరోపించారు. డిగ్రీ ప్రభుత్వ కాలేజ్తో పాటు విద్యార్థుల కోసం ప్రభుత్వ హాస్టల్ మంజూరు చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

హనుమప్ప కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర – పెద్దకడబూరు : మండల పరిధిలోని చిన్నతుంబలంలో హమాలీమేస్త్రీ బోయ హనుమప్ప (38) గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు వీరేష్గౌడ్, టీడీపీ నేతశివ ఆదివారం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. హనుమప్ప కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మట్టి ఖర్చులకు రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.కార్యక్రమంలో నాయకులు హనుమంతు, చంద్రశేఖర్, నర్సింహులు, మహాదేవ, మదిరె చంద్ర, చాకలి నారాయణ, మీసేవ నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

బస్సు షెల్టర్ లేక ప్రజల అవస్థలు- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర–హెరాలగుంద : మండలంలోని ఆదోని సిరుగుప్ప రోడ్డులోని గజ్జహల్లి క్రాస్ వద్ద, ఎల్లార్తి చిన్నహేట రోడ్డు మధ్యలోని పెద్దహేట క్రాస్ మరియు నాగర కణ్వి క్రాస్ వద్ద బస్సు షెల్టర్ నిర్మించాలని ప్రజలు డిమాండ్ చేశారు. బస్సుల కోసం రోడ్డుపై గంటల తరబడి నిలబడి ప్రయాణిస్తున్నామని ప్రజలు తెలిపారు. బస్షెల్టర్ లేక చెట్ల వద్ద ఆశ్రయం పొంది వాహనాలు ఎక్కుతున్నామన్నారు. బస్షెల్టర్ నిర్మించాలంటూ అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదించినప్పటికీ పట్టించుకోలేదని ఆయాగ్రామాల సర్పంచులు ఆరోపించారు. బస్సు సెంటర్ నిర్మిస్తే రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని ఎండ వానల దెబ్బకు గురికాకుండా సురక్ష ప్రయాణం చేయొచ్చని ప్రజలు పేర్కొన్నారు. వేసవి మండుటెండల్లోనే నిలుచుని అనారోగ్యాల పాలవుతున్నామని ప్రయాణం మాత్రం తప్పడం లేదని ప్రజలు వాపోయారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని బస్సు షెల్టర్ నిర్మించాలని కోరారు.

ఆలూరుఅభివృద్ధి బాధ్యత నాదే

విశాలాంధ్ర –ఆస్పరి : ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి బాధ్యతను తాను తీసుకుంటానని మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఆలూరు అసెంబ్లీ నుంచి వైయస్సార్సీపి తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బి.వై రామయ్యని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆలూరు వైయస్సార్సీపీ అభ్యర్థి బుసినే విరుపాక్షి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండల పరిధిలోనే చిరుమాన్ దొడ్డి, శంకరబండ గ్రామాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాలలోనే వైసీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల కాలంలో పార్టీలకతీతంగా అవినీతికి తావు లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించారని, మీకు మంచి జరిగిందని అనిపిస్తే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. నియోజకవర్గంలో సాగు, త్రాగునీటి సమస్య పరిష్కారంతో పాటు అభివృద్ధి బాధ్యత నాదే అన్నారు. మండలంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి ప్రాజెక్టును నిర్మించి యుద్ధ ప్రాతిపాదికన చర్యలు తీసుకుంటానని తెలిపారు. గ్రామాలలో ఎటువంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో ఆస్పరి, చిప్పగిరి వైయస్సార్సీపి కన్వీనర్లు పెద్దయ్య, మారెయ్య, ఎంపీపీ సుంకర ఉమాదేవి, రామాంజనేయులు, చిరుమాన్ దొడ్డి, శంకరబండ సర్పంచులు నాగమ్మ, జయలక్ష్మి, అడ్వకేట్ హరి సర్వోత్తమ రెడ్డి, వైసిపి కో కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, జిల్లా కేడీసీసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, మాజీ చైర్మన్ కేశవరెడ్డి, దత్తారెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ బసవరాజు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ధరలు లేక నష్టపోతున్న మిర్చి రైతులు

విశాలాంధ్ర–హెరాలగుంద : మండలంలోని రైతులు బోరు బావులు, ఎల్ఐసి దిగువ కాలువ, వేదవతి నది ద్వారా ఎండుమిర్చిని పండించారు ఎండుమిర్చిని పండించడానికి విత్తనాలను బళ్ళారి, సిరుగుప్ప, ఆదోని, ఆలూరు ప్రాంతాల నుండి రైతులు అధిక ధరలు చెల్లించి మిర్చి విత్తనాలను కొనుగోలు చేశారు మిర్చి ధరలు ఆశాజనకంగఉంటుందని అధిక దిగుబడి సాధించి ఈ ఏడు లావాలబాటల్లో ఉంటామని కుటుంబాలు ఎంతో సంతోషంగా ఉంటాయని రైతులు పెట్టుకున్న ఆశలు అడియాశలయ్యాయి రైతులు సింజంట, గుంటూరు కాయలు, డబ్బికాయి, మేలు రకం బ్యాడిగి మిర్చి విత్తనాలు, 3351 రకం మిర్చి, తేజ, 346,341 రకాల మిర్చితో పాటు వివిధ రకాల మిర్చి విత్తనాలను రైతులు పొలాల్లో నాటి అధిక దిగుబడి కోసం లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టారు మిర్చి పంట దిగుబడి కోసం పురుగుల బెడద నివారించడానికి మందులు కలుపు నివారణ తో పాటు కాయలు కోయడానికి, ఆరిపోయడానికి వాహనాల్లో తరలించడానికి కూలీలకు డబ్బులు చెల్లించి రైతులు పంటను కాపాడుకున్నారు అయితే ఎండుమిర్చి ధరలు పూర్తిగా పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అప్పులు చేసి లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టామని పంటకు కనీసం మద్దతు ధర లేక పోవడంతో ఏమి చేయాలని దిక్కుతోచని స్థితిలో ఉన్నామని మిర్చి పండించిన రైతులు లబోదిబోమంటున్నారు మిర్చి పంటను మార్కెట్కు తరలించాలంటే ధరలు లేవని పంటను ఉంచుకోవడానికి ఎలాంటి గోదాము సౌకర్యం లేక పొలాల్లో ఎండుమిర్చిని రాసులు రాసులు గ గ్రామాల్లో వేయడంతో గ్రామాలు ఎండుమిర్చి మార్కెట్ గ కనిపిస్తున్నాయి ఎండుమిర్చిని రోజు కూలీల ద్వారా రైతులు గ్రేడింగ్ చేస్తూ ఆరపోసి ఎండకు తగలకుండా వర్షానికి నాన కుండ ఎండుమిర్చికి తార్పాట్లు కప్పి పగలు రాత్రి కాపలా కాస్తున్నారు రాత్రి వేళల్లో కాపలా కాయడం వల్ల పశువులు, పందులు వచ్చి పంటను ధ్వంసం చేస్తున్నాయని పంట రక్షణ కోసం రాత్రంతా మేల్కొనడం వల్ల నిద్ర లేక అనారోగ్య పాలవుతున్నామని రైతులు ఆరోపించారు ఏసీ గోదాముల కోసం బ్యాడ్ గి, బళ్ళారి, కంప్లీ, కురు గోదు, కర్నూల్, గుంటూరు పట్టణ ప్రాంతాలకు రైతులు ఎండుమిర్చిని తీసుకువెళ్లడానికి పరుగులు తీస్తున్నారు ఏసీ గోదాములో పంటను నిల్వ ఉంచుకొని మార్కెట్లో ధరలు పెరిగితే అమ్ముకుందామని ఆశతో రైతులు ఉన్నారు ఏసీ గోదాములకు మంచి గిరాకీ పెరగడంతో సన్న చిన్న కారు రైతులు గోదాములో పంటను నిర్వహించుకోలేక పొలాల్లో ఆరు పోసుకుని కాపలా కాస్తూ మార్కెట్ ధరల కోసం ఎదురుచూస్తున్నారు మిర్చి పండించిన రైతుల గో డు ఎవరు వినటం లేదని రైతు సంఘం నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులపై మండిపడుతున్నారు ఎంతో కష్టపడి పండించిన మిర్చికి ధరలుపెరగక మిర్చి రైతన్నలు దిగులుగా ఉన్నారు మిర్చి రైతులు అప్పుల బాధలు తాలలేకవాహనాల ద్వార బ్యాడికి మార్కెట్ వ్యాపారం కోసం పంటను తరలిస్తున్నారు ఓట్ల వేటల్లో ఉన్న శ్రద్ధ రాజకీయ నాయకులకు మిర్చి రైతుల బాధలను తెలుసుకొనే బాధ్యత లేదా అని విద్యావంత యువకులు ప్రశ్నిస్తున్నారు వలస ఓటర్లను రప్పించడానికి నేతలు ఇప్పటినుండే కసరత్తు చేస్తున్నారని అయితే గ్రామాల లోవందలాదిమంది మిర్చి రైతులు ధర లేక నాన అష్ట కష్టాలు ఆర్థిక చిక్కుల్లో కూరుకుపోయిన మిర్చి రైతులను పట్టించుకోవడంలేదని రైతు సంఘం నాయకులు ఆరోపించారు సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని మిర్చి పంటకు మంచి ధర కల్పించాలని అలాగే ఏసి గోదాములు ఏర్పాట్లను చేయాలని మండలంలోని ప్రజలు మిర్చి రైతులు విజ్ఞప్తి చేశారు ధరలు లేకపోతే అప్పులు మిగిలి ముందు ఏమి చేయాలో తెలియకుండా పోయిందని మిర్చి రైతులు లక్ష్మీకాంతరెడ్డి,రఫీక్, మేలగిరి, క్రిష్టప్ప, నాగప్ప, జయన్న, పంపలు తెలిపారు.

మిర్చి మార్కెట్ యార్డులుగా మారిన గ్రామాలు

ఏసీ గోదాముల కోసం పట్టణ ప్రాంతాలకు పరుగులు తీస్తున్న రైతులు

కొర్ర పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర –గోనెగండ్ల: కొర్ర పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు కుర్వ బుడ్డప్ప తెలిపారు. రబీ సీజన్ వేసీన కొర్రపంట దిగుబడి బాగా వచ్చింది. అయితే పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రమైన గోనెగండ్లలో రైతు కుర్వబుడ్డప్ప స్థానిక గంజిహల్లి రోడ్డు సమీపంలో తన పొలంలో 3 ఎకరాలు కొర్ర పంట సాగుచేశాడు. 90 రోజుల కొర్ర పంట దిగుబడి బాగా వచ్చింది. అయితే కొర్ర పంటకు 10 తడులు నీరు కట్టడం జరిగింది.అలాగే కొర్ర పంటకు భూమి మందు 2 సార్లు వేశారు.అలాగే స్ప్రేర్ మందులతో పిచికారి చేయడం జరిగింది. కొర్ర పంటకు పెట్టుబడి దాదాపు 3ఎకరాలకు 50వేలు పెట్టుబడి పెట్టాను.పంట బాగపడింది. అయితే పంటకు గిట్టుబాటు ధర లేదు.మార్కట్ లో కొర్రపంట ధర రూ. 3,500 పలుకుతుంది.రైతు గిట్టుబాటు ధర క్వింటం రూ. 7 వేలు కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. దాదాపు మండలంలో 500ఎకరాలు కొర్ర పంట సాగుచేశారు. పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

మండలంలో ఖరీఫ్, రబీ, సీజన్లో సాగు చేసిన పంటలు పత్తి, మిరప, వేరుశనగ,సజ్జ, ఉల్లిగడ్డలు, మెదలగు పంటలు వైరస్, తెగుళ్ళు,వచ్చి మిరప పంటను రైతులు దున్నేశారు.పత్తి, వేరుశనగ పంటలు ఖరీఫ్ సీజన్లో వర్షాలు లేక పంటలు ఎండిపోయి. నష్టపోయిన రైతులను గుర్తించి పంట భీమా విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

విద్యుత్ మీటర్ రీడర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

విశాలాంధ్ర–కర్నూలు : విద్యుత్ మీటర్ రీడర్స్ ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి విస్తృత సమావేశం రాజు అధ్యక్షతన స్థానిక ఎస్టీయు భవన్ లో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బాలకాశి హాజరు అయి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మీటర్ రీడర్స్ సమస్యలపై చర్చించి సుదీర్ఘ పోరాటం తర్వాత సాధించుకున్నటువంటి ఎస్కో అకౌంట్ ను వెంటనే అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు. మూడు డిస్కములలో కుదించిన పని దినాలు పెంచాలని 102 రోజులు పని దినాలు కల్పించాలని పీస్ రేటు పెంచాలని, అలాగే మీటర్ రీడర్స్ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లోసమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రమేష్, కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప,నంద్యాల జిల్లా అధ్యక్షులు రఘురాం మూర్తి ప్రధాన కార్యదర్శి సుంకయ్య మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి రమేష్ బాబు, ఏపీ ఎస్పీడీసీఎల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, అనంతపురం ఉమ్మడిజిల్లా నాయకులు దస్తగిరి, షన్వాజ, ముఖ్య అతిథులుగా ఉమ్మడి కర్నూలు జిల్లా మీటర్ రీడర్ నాయకులు,కార్మికులు హాజయ్యారు. కర్నూలు జిల్లా నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా నాయకులతోపాటు ఉమ్మడి కర్నూలు జిల్లా మీటర్ రీడర్లు పాల్గొనడం జరిగింది.

కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు

విశాలాంధ్ర– జిల్లా పరిషత్తు : ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాలలో పోలీసులు కవాతు నిర్వహించారని కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ ఆదివారం ఓప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు, ఎలాంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతా వరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించారన్నారు.ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా దానికి జిల్లా పోలీసు యంత్రాంగం సహకారం ఎల్లవేళలా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని కర్నూలు,ఆదోని, పత్తికొండ సబ్ డివిజన్, కర్నూలుసబ్‌డివిజన్, కోడుమూరు,వర్కూరు, ప్యాలకుర్తి, వెంకటగిరి,పెద్దతుంబళం, కుప్పగల్ గ్రామాల్లో "సశస్త్ర సీమా బల్' సిబ్బందితో పోలీసులు కవాతు నిర్వహించారు. ఆయా ప్రాంతాల పోలీసు అధికారులు, పోలీసులు పాల్గొన్నట్లు ఎస్పీ వివరించారు.

టీడీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధం - టీజీ భరత్

విశాలాంధ్ర–కర్నూలు: రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. నగరంలోని 45, 46వ వార్డుల పరిధిలో టి.జి. భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఉమాదేవి ఆసుపత్రి వద్ద నుండి యాత్రను ప్రారంభించి ఇంటింటికెళ్లి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక అందించే సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. దీంతో పాటు కర్నూల్లో ఉన్న పరిస్థితులను గుర్తించి స్వయంగా రూపొందించిన ఆరు గ్యారెంటీల కరపత్రాలు అందజేశారు. కర్నూలు నగరంలో సమస్యలు ఎన్నో ఉన్నాయన్నారు. ప్రజలు ఆలోచించి సరైన వ్యక్తికి ఓటు వేయాలని కోరారు. సమస్యలు తీర్చలేని నాయకులను నిలదీయాలని చెప్పారు. తనను గెలిపిస్తే కర్నూలును అన్ని రంగాల్లో ముందుంచుతానని మాటిచ్చారు. చంద్రబాబు నాయుడు విజన్ వల్లే హైదరాబాద్ మహానగరంగా ఎదిగిందన్నారు. ఏపీకి ఆయన అవసరం ఎలా ఉందో, కర్నూలుకు కూడా తన అవసరం అంత ముఖ్యమని భరత్ ప్రజలకు వివరించారు. చంద్రబాబు నాయకత్వంలో కర్నూలు ప్రజలకు కష్టాలు లేకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. ఒకవైపు అభివృద్ధి పరుగులు పెట్టిస్తూనే మరోవైపు ప్రజలకు మెరుగైన సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పారు. గడిచిన ఐదేళ్లలో యువత ఉద్యోగాలు లేక తీవ్ర అవస్థలు పడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. తమ ప్రభుత్వం వస్తే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా తమ విధానాలు ఉంటాయని టీజీ భరత్ పేర్కొన్నారు.

నీరు తీసుకెళ్లాలంటే మురుగు దాటాల్సిందే

విశాలాంధ్ర–హెరాలగుంద : మండలంలోని పాత ముద్దట మాగిలో ప్రజలు మురికి నీటినీ తొక్కుతూతాగునీటిని తీసుకువెళుతున్నారు. గ్రామానికి ఎల్ఎల్సీ రక్షిత మంచినీటిసరఫరా కాకపోవడంతో అధికారులు మంచినీటి బోరు నుండి ఫ్లోరైడ్ నీటిని రోజు సరఫరా చేస్తున్నారు. గ్రామానికి ఉన్న ఒకే ఒక్క మంచినీటి బోరు చెడిపోయి ఏళ్లు గడుస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు మరమ్మతు చేయకుండా వదిలివేశారని ప్రజలు ఆరోపించారు మంచినీటి కొళాయి ద్వారా మంచినీటిని తీసుకువెళుతున్నామని అయితే కొళాయి చుట్టూ మురికి నీరు చేరి దుర్గంధంగా మారిందని ప్రజలు వాపోయారు. మురికి నీటిని తొక్కడంతో శరీరమంతా దుద్దర్లు లేస్తున్నాయని అలాగే గజ్జి ఎక్కువ అవుతుందని ప్రజలు తెలిపారు. మంచినీటి కొళాయి వద్ద చేరిన మురికి నీటిని తొలగించాలని చెడిపోయిన మంచి నీటి బోరును మరమ్మతు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. మంచినీరు దొరకకపోతే సమీపంలోని వ్యవసాయ బోరుబావులదగ్గరకు వెళ్లి మంచి నీటిని తీసుకు వస్తున్నామని ప్రజలు పేర్కొన్నారు.

ఎమ్మెల్యే సమయక్షంలో వైసీపీలోకి పెండేకల్ భాస్కర్‌రెడ్డి

విశాలాంధ్ర–తుగ్గలి: మండలంలోని సీని యర్ రాజకీయ నాయకుడు పెండేకల్ కారం భాస్కర్‌రెడ్డి ఆదివారం ఎమ్మెల్యే శ్రీదేవి సమక్షంలో వైసీపీలోకి చేరారు. మండలంలో ఎంతో రాజకీయ గుర్తింపుపొందిన పెండేకల్కు చెందిన టీడీపీ మాజీఎమ్మెల్యేలు మహా బలేశ్వర్‌గుప్తా, సుబ్బ రత్నమ్మల ప్రత్యర్థి అయిన కారం భాస్కర్ రెడ్డి మండలంలో కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులుగా ఉన్నారు. అయితే వైసీపీ ఆవిర్భావంతో భాస్కర్ రెడ్డి మేనల్లులు అట్లా బసిరెడ్డి అట్లా గోపాల్‌రెడ్డి లు వైసీపీలో చేరారు. అయితే భాస్కర్‌రెడ్డి కేంద్ర మాజీమంత్రి కోట్ల వెంట కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. కోట్ల టీడీపీలో చేరినప్పుడు భాస్కర్ రెడ్డి కూడా టీడీపీలో చేరారు. అయితే ఇటీవల కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి డోన్ నియోజవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తుండడంతో గతనెలలో తెలుగుదేశం పార్టీకి భాస్కర్ రెడ్డి రాజీనామా చేశారు. దీంతో ప్రస్తుతం మండలంలోని వైసీపీ నాయకులంతా కలిసి భాస్కర్ రెడ్డిని వైసీపీపార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మండల నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే శ్రీదేవి భాస్కర్‌రెడ్డిను వైసీపీలోకి చేర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి, ఎర్రగుడి రామచంద్ర రెడ్డి, రాతనమోహన్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, జిట్టా నగేష్ యాదవ్, హనుమంతు, టిఎండి ఉషిని, తుగ్గలి మోహన్ రెడ్డి, తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, అట్లా గోపాల్‌రెడ్డి ,అట్లా బసిరెడ్డి ,నాగభూషణ్ రెడ్డి, రంగనాథ్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, చాంద్బాషా,నునసారాల్లా గోపాల్ రెడ్డి, గిరిగేట్ల విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలి

విశాలాంధ్ర –కర్నూలు సిటీ : పిల్లలు గంజాయి లాంటి మత్తు ,మాదకద్రవ్యాలకు బానిసలుగా మార కుండా ఉండాలంటే తల్లిదండ్రులు వారిని క్రీడల్లో ప్రోత్సహించాలని సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. ఆదివారం నగరంలోని నంద్యాల చెక్పోస్ట్ వద్ద ఉన్న శిరిడి సాయి నగర్ మున్సిపల్ స్టేడియంలో మార్షల్ ఆర్ట్స్ శిక్షకుడు రాఘవేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ పోటీలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఆయన బెల్టులను ప్రధానం చేశారు. డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ కరాటే లాంటి మార్షల్ఆర్ట్స్‌లో శిక్షణ పొందడంతో దేహదారుద్యం, క్రమశిక్షణ, అంకిత భావం పెంపొందుతుందని చెప్పారు.దేశానికి నిజమైన సంపద భావిభారత పౌరులైన చిన్నారులేరనన్నారు. క్రమశిక్షణ పౌరులుగా ఎదగాలంటే క్రీడలను మించిన సాధనం మరొకటి లేదన్నారు. చిన్నారుల్లో యోగా, ధ్యానం, ప్రాణా యామం వంటి ఆరోగ్యానికి ఉపయోగపడే అంశాలు ఎన్నో ఉన్నాయని ఆయన తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉన్న తరుణంలో ఎక్కువగా నీటిని తాగాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. లేదంటే డీహైడ్రేషన్‌తో వడదెబ్బకు గురయ్యే ప్రమాదం తోపాటు మూత్రపిండాలు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. కలుషితమైన నీటిని తాగడంతో కలరా, మలేరియా, టైఫాయిడ్, పసిరికలు, జీర్ణకోశ సం బంధ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఆయన వివరించారు. కర్నూలు నగరంలో క్రీడలను ప్రోత్స హించేందుకు తన వంతు సహకారం నిరంతరం ఉంటుందని డా.శంకర్ శర్మ తెలిపారు.

ప్రతి వాహనం క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

విశాలాంధ్ర –జిల్లా పరిషత్తు: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆదివారం కర్నూలు తాలుకా పోలీసుస్టేషన్ పరిధిలోని అంతర్ రాష్ట్ర సరిహద్దు కర్నూలు –పంచలింగాల చెక్ పోస్టును కర్నూలు రేంజ్ డీఐజీ సిహెచ్. విజయ రావు ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు. చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసులకు కర్నూలు రేంజ్ డీఐజీ పలుఆదేశాలు జారీ చేశారు. జాతీయ రహదారుల గుండా వెళ్ళే ప్రతి వాహనాన్ని తప్పనిసరిగా తనిఖీ చేయాలి. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా అక్రమంగా తరలించే నగదు, మద్యం, ఇతర కానుకల రవాణలను అరికట్టాలన్నారు. సరైన ఆధారాలు లేకుండా రూ. 50 వేలకు మించి నగదు లభ్యమైతే సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగించాలని సూచించారు. చెక్ పోస్టుల వద్ద విధుల్లో నిర్లక్ష్యం చేస్తే ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని డీఐజీ హెచ్చరించారు. వేసవి కాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున విధులు నిర్వహించే సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తెల్లని టోపీలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని పోలీసు అధికారులకు డిఐజి గారు తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 25, మార్చి 2024

ఎన్నికల దృష్ట్యా పల్లెల్లో కవాతు

విశాలాంధ్ర – ఆదోని రూరల్ : త్వరలో జరగబోయే శాసనసభ,లోక్సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ముందస్తు ప్రణాళికతో ఎస్పీ కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు డిఎస్పి శివ నారాయణ స్వామి పర్యవేక్షణలో మండలంలోని పెద్ద తుంబలం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద తుంబలం,కుప్పగల్ గ్రామాలలో రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి,పెద్ద తుంబలం ఎస్ఐ చిన్న పీరయ్య,ఇస్వి స్టేషన్ ఎస్ఐ శ్రీనివాసులు, తాలూకా ఎస్సై ఎర్రిస్వామిలు సిబ్బందితో కలిసి ఆదివారం కవాతు నిర్వహించారు.గ్రామాలలో ప్రధాన రహదారుల్లో పోలీసులు కవాతు నిర్వహిస్తున్నడంతో ప్రజలు పెద్ద ఎత్తున వీక్షించారు. పోలీసుల కవాతుతో ప్రజల్లో మనోధైర్యాన్ని నింపడం జరుగుతుంది.ఎలక్షన్లలో ప్రతి ఓటరు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలీసులు భరోసా ఇస్తున్నారు.

29న ఎమ్మిగనూరులో మేము సిద్ధం

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : ఈనెల 29న సీఎం జగన్ రానున్నారు.ఈ నెల 29 న సీఎం జగన్ రానున్న సందర్భంగా మేముసిద్ధం బహిరంగ సభ కోసం గ్రౌండ్ లో ఏర్పాటు చేసే సభా ప్రాంగణమును వైసీపీ జిల్లా కో-ఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్‌రెడ్డి , కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై రామయ్య , ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి , ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టారేణుక, నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్ మోహన్‌రెడ్డి, బుట్టా శివనీలకంఠ, బుట్టా ప్రతూల్‌లు ఆదివారం పరిశీలించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి స్వగృహం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని సీఎం జగన్మోహన్ రెడ్డి నవ రత్నాలలో భాగంగా అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక సీఎం జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. తమ పాదయాత్ర లో ఇచ్చిన హామీలనే కాకుండా హామీ ఇవ్వని సంక్షేమ పథకాలను సైతం ఇచ్చి ప్రజల ఆరాధ్య దైవంగా ప్రజల మనస్సులో శాశ్వతంగా నిలిచి, మళ్ళీ రాబోవు ఎన్నికల్లో సీఎం గా జగన్మోహన్ రెడ్డి వస్తాడని, అధికార పగ్గాలు చేపట్టేది.వైసీపీ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కూడా వైసిపి పార్టీని గెలిపించాటానికి మేము సిద్ధం అంటున్నారని తెలిపారు. అందుకే ప్రజాక్షేత్రంలో పాల్గొనటానికి ఈ నెల 29న ఎమ్మిగనూరు కు మేము సిద్ధం బహిరంగ సభకు వస్తున్నాడని, జిల్లాలోని నలుమూలల నుండి వైసీపీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు,ప్రజలు,అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ పార్టీ అధినేత చంద్రబాబు మూడు సార్లు ముఖ్య మంత్రిగా కొనసాగిన అభివృద్ధి అంటే ఏంటో అర్థం కాలేదని, మళ్ళీ బిజెపి, జనసేన పార్టీలతో పొత్తులు పెట్టుకుని ఓ మేనిఫెస్టో లేక ఏమి చేయాలో తెలియక అయోమయం లో పడిపోయిందని ఎద్దేవా చేశారు. ఆ పార్టీకి దిశానిర్దేశం లేని పార్టీ అన్నారు.ప్రజలు అఖండ మెజారిటీతో ఆశీర్వదించేది వైసీపీని, కాబోయే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పట్టణ, గ్రామీణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల పరిశుభ్రతకు పాటుపడదాం..!

విశాలాంధ్ర-చాగలమర్రి: ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గ్రామాల్లో పరిశుభ్రతకు పాటుపడతామని ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ మహేశ్వరయ్య తెలియజేశారు. మండలంలోని మూడురాళ్లపల్లె గ్రామంలో చాగలమర్రి వాసవీ డిగ్రీ కళాశాల విద్యార్థుల అధ్వర్యంలో అదివారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మూడు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వివనించారు. రహదారులకు ఇరువైపుల పిచ్చిమొక్కల తొలగింపు, దేవాలయాల్లో పరిశుభ్రతకు పాటుపడ్డం, ప్రజల ఆరోగ్యంపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో శెట్టివీడు సర్పంచి లక్ష్మీదేవి, కరెస్పాండెంట్ రఘురామ్, కార్యదర్శి పుల్లారెడ్డి, ప్రిన్సిపాల్ షాబుద్దీన్ పాల్గొన్నారు.

ప్రజలకు జగనన్న సంక్షేమ పథకాలే శ్రీరామ రక్ష

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు-29వవార్డు ప్రతాప్‌రెడ్డి నేతృత్వంలో పట్టణ అధ్యక్షులు డి. నజీర్ అహ్మద్ అధ్యక్షతన గాజుల గోకారమ్మ అధ్వర్యంలో టీడీపీకి చెందిన 80 కుటుంబాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం పట్టణం లోనీ స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, బుట్టా శివ నీలకంఠప్ప సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే శ్రీరామ రక్ష అన్నారు. 29వ వార్డు ప్రతాప్‌రెడ్డి నేతృత్వంలో పట్టణ అధ్యక్షులు డి. నజీర్‌అహ్మద్ అధ్యక్షతన గాజుల గోకారమ్మ ఆధ్వర్యంలో పాండు, శివకుమార్, చంద్రిక, లక్ష్మి, బోడి పద్మావతిలతో పాటు 80 కుటుంబాలు వైసీపీలోకి రావడం ఎంతో శుభపరిణామం అని తెలిపారు.అలాగే మళ్ళీ వైసీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకుని వచ్చి, సీఎంగా జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలనే ధృఢ సంకల్పంతో ప్రజలు ఉన్నారని తెలిపారు. ఎమ్మిగనూరు నుండి వైసీపీ ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించి శాసన సభకు పంపేందుకు నియోజక వర్గ ప్రజలు సిద్దంగా ఉన్నారని ఉన్నారన్నారు.

రెండు కులాల పాలన పోవాలి..బహుజన పాలన రావాలి

విశాలాంధ్ర- నందికొట్కూరు: రాష్ట్రంలో రెండు కులాల పాలన పోవాలి బహుజన కులాల పాలన రావాలని నందికొట్కూరు నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దల లాజర్ అన్నారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలోని 49 బన్నూరులో ఇంటింటికి తిరిగి బహుజన సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుపై మీ అమూల్యమైన ఓటేసి గెలిపించాలన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా బహుజన రాజ్యాధికార స్థాపనకు మనమంతా ఏకం కావాలన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి వైసీపీ, టీడీపీ పార్టీలు కొన్నేళ్లుగా ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని గెలిచిన తర్వాత వారి స్వార్థ రాజకీయాల కోసం ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. కాబట్టి దళితులకు రాజ్యాధికారం రావాలంటే బీఎస్పీ ఏనుగు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.

నేడు కాశిరెడ్డి నాయన 10వ ఆరాధనోత్సవం

విశాలాంధ్ర-డోన్: మండల పరిధిలోని ఉడుములపాడు గ్రామ సమీపాన శ్రీ సద్గురు కాశిరెడ్డి నాయన 10వ ఆరాధనోత్సవం నిర్వహిస్తున్నట్లు కాశి నాయన భక్తబృందం ఆదివారం తెలిపింది. సోమవారం ఉదయం స్వామి వారికి గణపతిపూజ,అభిషేకం, అలంకారం వస్త్రాములు, మంగళ హారతి, ఆంజనేయ స్వామికి పూజ కార్యక్రమాలు జరుగుతాయాన్నారు. అలాగే రాతి దూలము పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బహుమతులు వరుసగా రూ.50వేలు, రూ.30వేలు, రూ.20వేలు, రూ.10వేలు, రూ.5,116 లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఆశక్తి ఉన్న వృశ్వ యజమానులు పాల్గొనాలని కోరారు. అదే విదంగా రాత్రి పంచామాంకములు ఉచిత నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. భక్తాధులకు భోజన వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఘనంగా మట్టల ఆదివారం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని కల్లుకుంట, కంబలదిన్నె, జాలవాడి, హెచ్ మురవణి, పెద్ద కడబూరు తదితర గ్రామాల్లో ఆదివారం క్రైస్తవ సోదరులు మట్టల ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన పెద్దకడబూరులో సి ఎస్ ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు మట్టలను చేతబూని సీయోను నివాసులారా బహుగా సంతోషించుడి, యెరుషలేము నివాసులారా ఉల్లాసముగా ఉండుడి, నీ రాజు నీతిపరుడు రక్షణగలవాడును దీనుడనై గాడిద పిల్లను ఎక్కి నీ యొద్దకు వచ్చుచున్నాడని గ్రామ పురవీదుల గుండా నినాదాలు చేస్తూ బస్టాండ్ ఆవరణంలో ప్రార్థనలు చేశారు. లోక కళ్యాణ నిమిత్తం యేసుక్రీస్తు మనుష్య కుమారునిగా లోకంలోకి వచ్చాడన్నారు. లోకంలో ప్రతి ఒక్కరూ శాంతి, సమాధానం, కరుణ, దయ, క్షమాపణ వంటి గుణాలను అలవరచుకొని యేసుక్రీస్తు అడుగు జాడలలో నడవాలని సందేశమిచ్చారు. ఈ వేడుకలలో సంఘ పెద్దలు, యూత్ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు, పిల్లలు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

యువత భవిష్యత్తు చిదిమేస్తున్న జగన్ డ్రగ్స్ మాఫియా

విశాలాంధ్ర-బనగానపల్లె: బనగానపల్లె మండలం పలుకూరు గ్రామంలో తెలుగు దేశం పార్టీ నిర్వహించిన ఇంటింటికి బాబు సూపర్ 6 కార్యక్రమంలో బనగానపల్లె తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ హయాంలో పెట్టుబడుల ఆకర్షణలో నెం.1 స్థానంలో ఉన్న ఏపీని జగన్‌రెడ్డి గంజాయి, డ్రగ్ రవాణా లో నెం.1 స్థానానికి చేర్చాడు. విశాఖను స్టేట్ క్యాపిటల్గా మారుస్తానని చెప్పి.. డ్రగ్ క్యాపిటల్గా మార్చారు. విశాఖలో దొరికిన డ్రగ్స్‌కి సంబంధించిన వీరభద్రరావు సోదరుడు కూనం పూర్ణ చంద్రరావు ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం వైసీపీ సీనియర్ నేత, ఇతనికి విజయసాయిరెడ్డితో సన్నిహిత సంబంధాలున్నాయి, ఈ కంటెయినర్‌లో మార్ఫిన్, కొకైన్, హెరాయిన్, యాంపటేమిన్, మెస్కిలన్ వంటి భయంకర మత్తు పధార్థాలున్నాయని సీబీఐ తన నివేదికలో పేర్కొందని గతంలో విజయవాడలోని ఆశి ట్రేడర్స్ పేరుతో ముంద్రా పోర్టు లో రూ. 21 వేల కోట్ల విలువైన హెరాయిన్ దిగుమతిలో కాకినాడ ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి కీలకంగావ్యవహరించారు. ఇప్పుడు ఏకంగా డ్రైఈస్ట్తో కలిపి రూ. 50 వేల కోట్ల విలువైన 25 వేల కిలోల మార్ఫిన్, కొకైన్, హెరాయిన్, యాంఫటేమిన్, మెస్కిలన్ వంటి భయంకర డ్రగ్స్ ఉన్నాయని సీబీఐ తన నివేదికలో పేర్కొంది. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దానిమూలాలు ఏపీలోనే దొరుకుతున్నాయి అని ధ్వజమెత్తారు. విజయసాయిరెడ్డి బ్రెజిల్ దేశాధ్యక్షుడికి శుభాకాంక్షలు చెప్పాల్సిన అవసరం ఏంటో నేడు బ్రెజిల్ నుంచి వచ్చిన డ్రగ్ కంటెయినర్‌తో బట్టబయలైందన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

చౌడేశ్వరి పన్నిధిలో..

విశాలాంధ్ర-బనగానపల్లె: మం దలం పరిధిలోని నందవరంలో వెలసిన చౌడేశ్వరి అమ్మవారిని కాం గ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు జె.లక్ష్మి నరసిం హ దర్శించుకుని ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ పండితుల అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రమణ, నియోజకవర్గం కో-ఆర్డినేషన్ సభ్యులు బాలు యాదవ్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఐజయ్యను కలసిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-నందికొట్కూరు: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ నంద్యాల జిల్లా ఇంచార్జ్ రామసుబ్బారెడ్డి ఏపీశాప్ చైర్మన్, యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వైసీపీ నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే ఎక్కలదేవి ఐజయ్య, వారి కుమారుడు వైసీపీ యువ నాయకులు ఎక్కల దేవి చంద్రమౌళిని ఆదివారం కర్నూలులోని వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే ఐజయ్యతో నందికొట్కూరు నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు 2024 ఎలక్షన్లలకు సంబంధించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జూపాడుబంగ్లా వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షురాలు సువర్ణమ్మ, మండల వైసీపీ ఉపాధ్యక్షులు పబ్బతి రవికుమార్ పాల్గొన్నారు.

భారత్ జూడో యాత్ర చారిత్రాత్మకం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్రదేశ చరిత్రలో చారిత్రాత్మకమని నంద్యాల పార్లమెంట్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం జిల్లా ఉపాధ్యక్షులు బరగోడ్ల హుస్సేన్ భాష అధ్యక్షతన విలేకరుల సమావేశంలో లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలో, పలు రాష్ట్రాల్లో బిజెపి అధికారంలోకి వచ్చాక ప్రజలను మతాల పేరుతో, కులాల పేరుతో, ప్రాంతాల పేరుతో విద్వేషాలు రగిలిస్తూ విభజిస్తున్నదన్నారు. బిజెపి విద్వేష పూరిత విభజన రాజకీయాలను నిలవరించడానికి కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలను సంఘటనము చేయడానికి భారత్ జూడో యాత్ర చేపట్టిందన్నారు.దేశ చరిత్రలో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 4081 కిలోమీటర్ల పాదయాత్ర చేసిన చరిత్ర ఒక్క రాహుల్ గాంధీకే దక్కుతుందన్నారు. రాష్ట్రాల హక్కులను కాపాడాలని ప్రజల భిన్న సంస్కృతులను పరిరక్షించుకోవాలని భారత్ జూడో పాద యాత్ర జరిగిందన్నారు. దేశాన్ని అనైక్యతగా చేసే బిజెపి విద్వేష రాజకీయాలను ఓడించడమే దేశ ప్రజల ముందున్న ప్రధమ కర్తవ్యం కావాలన్నారు.ఈ రాష్ట్రంలో బిజెపికి బానిసగా తెలుగుదేశం, జనసేన, వైసిపి పార్టీలు మారాయన్నారు. షర్మిలారెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోయ రమణ, జిల్లా కార్యదర్శి సంజీవ కుమార్, మహబూబ్ బాషా, జిల్లా ఉపాధ్యక్షులు బోయ రమణ , రహీం భాష జిల్లా ప్రధాన కార్యదర్శి బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో ప్రాజెక్ట్‌లు నిర్వీర్యం- నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి

విశాలాంధ్ర - నంద్యాల : వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాయలసీమలోని ప్రాజెక్టులు నిర్వీరమైపోయాయని, నంద్యాల జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల పనులను చేపట్టలేకపోయారని తెలుగుదేశం పార్టీ నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి ఆరోపించారు. నంద్యాల ఎంపీగా బైరెడ్డి శబరిని ప్రకటించిన తర్వాత మొట్ట మొదటిసారిగా నంద్యాలకు వచ్చిన ఆమె శ్రీనివాస్ సెంటర్లోని ఖలీల్ టాకీస్ ప్రాంగణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నంద్యాల అసెంబ్లీ టీడీపి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైసిపి ప్రభుత్వం హామీలను నిలబెట్టడంలో వైఫల్యం చెందిందన్నారు. జిల్లాలో నాపరాయి పరిశ్రమకు అనుకూలంగా ఉన్నప్పటికీ జగన్ రెడ్డి, అక్కడి ప్రజా ప్రతినిధులు వైఫల్యం చెందారని ఆమె ఆరోపించారు. హంద్రీనీవా ద్వారా చెరువులకు నీటిని నింపుతానని చెప్పిన జగన్ వాటికి తిలోదకాలు ఇచ్చారన్నారు. జిల్లాలో ఒక్క ప్రాజెక్టును కూడా నిర్మించలేదని, పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేయడంలో జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. అలగనూరు బాలెన్సింగ్ రిజర్వాయర్ ను ఏ మాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. ఏ నది ఎక్కడ ఉందో ఏ ప్రాజెక్టు ద్వారా నీళ్లు వస్తాయో వైసిపి నాయకులకు, ప్రజాప్రతినిధులకు అవగాహన లేదని ఆమె ఘాటుగా విమర్శలు చేశారు. జిల్లాకు ఒక్క పరిశ్రమ కూడా తేలేదని ఆమె ఆరోపించారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నంద్యాల జిల్లాలో పదివేల టిడ్ కో ఇల్లు ఇస్తే వాటిని ఇంతవరకు లబ్ధిదారులకు అందజేయక పోవడం విచారకరమన్నారు. జిల్లాలో విద్య, ఉపాధి అవకాశాలు లేక ప్రజలు, మహిళలు వలసలు పోతున్నారన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని, పార్లమెంటు స్థానానికి పోటీలో ఉన్న తనను గెలిపించాలని శబరి ప్రజలను కోరారు. మాజీ మంత్రి నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గానికి వైసిపి నాయకులు చేసింది ఏం లేదని విమర్శించారు. టిడిపి హయాంలోనే నంద్యాల అభివృద్ధి చెందిందని ఆయన తెలిపారు. విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు ఏవిఆర్ ప్రసాద్, తులసిరెడ్డితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

సిద్ధం సభను విజయవంతం చేద్దాం- ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాలలో ఈనెల 28న నిర్వహించనున్న మేము సిద్ధం సభను విజవంతం చేయాలని ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి వైసీపీ నాయకులు, కార్యర్తలు, పార్టీ శ్రేణులను కోరారు. ఈ మేరకు నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ నందు ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి ఆద్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ నాగిరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, ఎంపీపీలు ప్రభాకర్, ఆర్థర్ సైమన్, పాంషావలి, మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు ప్రహల్లాదరెడ్డి, విజయశేఖర్రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రాష్ట్ర వివిధ శాఖల డైరెక్టర్లు శశికళారెడ్డి, సునీత అమృతరాజ్, చంద్రశేఖర్, కలాం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఐదేళ్లలో కేవలం మూడేళ్లలో రాష్ట్రం లో సంక్షేమం, అభివృద్ధి చేపట్టిన ఏకైక నాయకుడు జగన్ అన్నారు. 2 సంవత్సరాల కాలంలో నాయకులు ప్రజల ప్రాణాలకు కాపాడటానికి శ్రమించారని తెలిపారు. గ్రామాలను, పట్టణాలలో గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాలు, ఆర్బికే సెంటర్లు, హెల్త్ సెంటర్లు, అమృత్ నీటి పథకం, సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు, మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి మరో అవకాశం కల్పించాలని అభివృ ద్ధి, సంక్షేమం చేపట్టేందుకు సహకారం అందిం చాలని కోరారు. వైసీపీ నాయ కులు, కార్యక ర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, కలిసికట్టుగా కృషిచేయాలని రాష్ట్రం లో, నంద్యాలలో వైసీపీ జెండాఎగురేయాలని కోరారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇడుపులపాయ నుండి ప్రారంభించనున్న మేమంతా సిద్ధం సభ కొనసాగుతూ ఈనెల 28న నంద్యాలలో నిర్వహించనున్న సందర్భంగా మనమంతా సిద్ధం కావాలని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ క్లస్టర్ అధ్యక్షులు శేషయ్య, సుబ్రమణ్యం, జాకీర్ హుసేన్, నంద్యాల టౌన్ జేసీఎస్ కన్వీనర్లు సలాముల్లా, సాయిరాంరెడ్డి, అమీర్, కుమ్మరి రాముడు, నంద్యాల మండల జేసీఎస్ కన్వీనర్ బసవేశ్వరరెడ్డి, గోస్పాడు మండల జేసీఎస్ కన్వీనర్ జనార్ధన్రెడ్డి, డా. రాకేశ్‌రెడ్డి జోనల్ ఇంచార్జి శంకరా నాయక్, వైసీపీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కారు రవికుమార్, జాయింట్ సెక్రటరీ, రాష్ట్ర మైనార్టీ సెల్ జాయిట్ సెక్రటరీ గౌస్పీర్, వైఎస్సార్సీపీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నంద్యాల, గోస్పాడు మండలాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ చిమ్మా నాగన్న, మాజీ కౌన్సిలర్లు, వైఎస్సార్సీపీ నాయకులు నాయకులు దేశం సుధాకర్రెడ్డి, జయసింహారెడ్డి, ఆర్పి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల పార్టీ

నంద్యాల జిల్లా డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహ

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల పార్టీ అని నంద్యాల జిల్లా డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ అన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాలు యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అనే డైలాగులతో రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన జగన్మోహన్ రెడ్డిని, లాస్ట్ ఛాన్స్ అని ప్రజలు ముందుకు వస్తున్న చంద్రబాబును ఇంటికి పంపాలన్నారు. పెట్రో ధరల పెంపుతో సామాన్యుని బ్రతుకు దుర్భరం ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకహోదా, రాయలసీమ ప్రత్యేక ప్యాకేజీ సాధించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్తిగా విఫలం అయ్యారన్నారు.జగన్ రెడ్డి ని నమ్మి ఓట్లు వేసిన ప్రజల గుండెలపై పిడిగుద్దుల గుద్దారన్నారు.మోసపూరిత బిజెపి పార్టీ చెక్కబజన చేస్తోన్న చంద్రబాబు పవన్ కళ్యాణ్ అని వైసిపి సకాలంలో జీతాలు ఇవ్వలేని దుస్థితిలో జగన్ ప్రభుత్వం అని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 40 వేల పోస్టులు భర్తీ చేయాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ఇంటికి పంపించడానికి నిరుద్యోగులు సిద్ధంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించండి ఈ రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన వెంటనే మొదటి సంతకం చేస్తారని తెలిపారు.కేంద్రంలోని బి.జె.పి. ప్రభుత్వం, రాష్ట్రంలోని వై.యస్.ఆర్.సి. ప్రభుత్వం, చమురు కంపెనీలు కలిసి ప్రజలపై ముప్పేట దాడి చేస్తున్నాయని వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు అసాధారణ రీతిలో పెంచుతూ పోవడం శోచనీయం, అమానుషమని లక్ష్మీ నరసింహ విమర్శించారు. లీటర్ పెట్రోలు, డీజల్ ధరలు సెంచరీ దాటి డబుల్ సెంచరీ వైపు పరుగులుతీస్తున్నాయని, ఈ రాష్ట్రాన్ని రావాల్సిన హక్కులన్నీ ప్రత్యేక హోదా గాని రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ గానీ విభజన చట్టంలో ఉన్నటువంటి హామీలు నెరవేర్చలేని బిజెపితో పొత్తు పెట్టుకోవడం చంద్రబాబుకు తగునా ఏమి చేయలేని బిజెపితో పొత్తు పెట్టుకుంటే ప్రజలు అసహ్యించుకుంటున్నారు. జగన్ను చంద్రబాబును చిత్తుచిత్తుగా ఓడించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారు అని లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు.